ప్రజాశక్తి

శనివారం 2 సెప్టెంబర్ 2023 8 పేజీలు


ఎన్‌టిఆర్


కృష్ణా

రాజధానిలో ఇళ్ల నిర్మాణంపై పీటముడి


రాజధానిలో ఇళ్ల స్థలాల లేఅవుట్లు


రాజధానిలో ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సిఎం జగన్ (పాతచిత్రం)

- హైకోర్టు తీర్పుపై విచారణను వాయిదా వేసిన సుప్రీం
- గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల వాసుల్లో తీవ్ర నిరాశ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని అమరావతిలోని ఆర్-5 జోన్లో ఇళ్ల నిర్మాణాన్ని నిలిపివేస్తూ రాష్ట్ర హైకోర్టు గత నెల 3వ తేదీన ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు శుక్రవారం సుప్రీంకోర్టు నిరాకరించింది. దీంతో ఆర్-5 జోన్లో ఇళ్ల నిర్మాణంపై గందరగోళం నెలకొంది. హైకోర్టు నిర్ణయంపై స్టే ఇవ్వడానికి నిరాకరించిన సుప్రీంకోర్టు ఈ అంశం రాజధాని అమరావతికి చెందిన పలు అంశాలతో ముడిపడి ఉన్నందున తదుపరి విచారణకు నవంబరుకు వాయిదా వేసింది. ఈ నిర్ణయంతో ఇళ్ల నిర్మాణం ఇప్పట్లో జరిగే అవకాశం కనిపించడం లేదు. ఓవైపు సార్వత్రిక ఎన్నికలకు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో జనవరి తర్వాత అనుమతి వచ్చినా ఎన్నికల కోడ్ వచ్చి ఇళ్ల నిర్మాణం పూర్తిగా ఆగిపోయే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఆర్-5 జోన్లో ఇళ్లు నిర్మించి లబ్ధిదారుల కుటుంబాలను మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాలో ఓటర్లుగా చేర్పించి తద్వారా ఈ రెండు నియోజకవర్గాలను గెలవాలన్న వైసిపి ఎత్తుగడ ఫలించే అవకాశం లేదు. దీంతో వైసిపి నేతలు డీలాపడ్డారు. తమకు రాజధానిలో ఇల్లు వస్తుందనే నమ్మకం పోయిందని లబ్ధిదారులు వాపోతున్నారు.

రాజధాని అమరావతి పరిధిలో గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన 50,793 మంది పేదలకు కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి (మిగతా 6లో)

విద్యాశాఖలో బదిలీలు

- ముడుపులిచ్చికో..ఉత్తర్వులు పుచ్చుకో!
- సిఎంఒ ఆదేశాలు బేఖాతర్


డిఇఒ కార్యాలయం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ముగిసినప్పటికీ ఉమ్మడి కష్ణా జిల్లాలో మాత్రం నేటికీ కొనసాగుతూనే ఉంది. ప్రజా ప్రతినిధుల సిఫార్సుల లేఖలే ప్రామాణికంగా, విద్యాశాఖ కమిషనర్ కార్యాలయ నుండి వచ్చిన వాట్సప్, ఇ మెయిల్ ఆదేశాలతో ఈ బదిలీలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి మేలో నిబంధనలతో కూడిన ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు బదిలీల ప్రక్రియ జూన్ 11వ తేదీతో ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 వేల మంది, ఉమ్మడి కష్ణాజిల్లా వ్యాప్తంగా సుమారు నాలుగు నుండి ఐదు వేల మంది ఉపాధ్యాయులకు ఈ బదిలీలతో స్థానచలనం కలిగింది. అయితే అప్పట్లో బదిలీకి దరఖాస్తులు చేసుకొని కొంతమంది ఉపాధ్యాయులు ఇప్పుడు దొడ్డిదారిన తాము కోరుకున్న చోటకి బదిలీ చేయించుకుంటున్నారు. ఇందుకు పెద్దమొత్తంలో ముడుపులు చేతులు మారుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ప్రక్రియ ఈసారి ఆన్ లైన్ ద్వారా జరిగింది. బదిలీల సమయంలో తిరస్కరణకు గురైన కొంతమంది ఉపాధ్యాయులు ఇప్పుడు సంబంధిత ప్రజాప్రతినిధుల ద్వారా తమ పనిని చకచకా పూర్తిచేసుకున్నట్లు సమాచారం. పక్కా ప్రణాళికతో ముఖ్యమైన స్థానాలు బ్లాక్‌చేసి ఇప్పుడు ఆ స్థానాలను ప్రజాప్రతినిధుల సిఫార్సులు లేఖలతో భర్తీ చేయించుకుంటూ కొంతమంది ఉపాధ్యాయులు అడ్డదారులు తొక్కుతున్నారన్న విమర్శలు వినబడుతున్నాయి. ఇందుకోసం రెండు లక్షల నుండి మూడు లక్షల రూపాయలు ఖర్చుపెట్టినట్లు (మిగతా 6లో)

పెట్టుబడి సాయంతో రైతుకు భరోసా

- కలెక్టర్లు డిల్లీరావు, రాజారావు
- ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో రూ.13.40 కోట్లు జమ


విజయవాడలో చెక్కు అందజేస్తున్న కలెక్టర్ డిల్లీరావు


మచిలీపట్నంలో చెక్కు అందజేస్తున్న కలెక్టర్ రాజారావు

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ : పేద రైతులకు అండగా నిలబడి పెట్టుబడి సాయం అందించేందుకు వైయస్సార్ రైతు భరోసా ప్రభుత్వం అమలు చేస్తోందని ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లా కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, పి.రాజాబాబు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి వైఎస్సార్ రైతు భరోసా ద్వారా ఇన్‌పుట్ సబ్సిడీ రైతుల ఖాతాలలో జమ చేసే కార్యక్రమాన్ని వర్చువల్‌గా నిర్వహించారు. విజయవాడ నగరంలోని కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, వివిధ కార్పోరేషన్ చైర్మన్‌లు, అధికారులతో వీక్షించిన అనంతరం జిల్లాకు చెందిన రైతులకు వైఎస్సార్ రైతు భరోసా, పెట్టుబడి రాయతీ చెక్కులను అందజేశారు. మచిలీపట్నం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ రాజాబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎన్‌టిఆర్ జిల్లాలో వైఎస్సార్ రైతు భరోసా ద్వారా ఐదో ఏడాది మొదటి విడతలో 9,929 మంది రైతులకు రూ.7 కోట్ల 44 లక్షల 67 వేల 500 ఆర్థిక సాయం అందజేశారు. జూలై, ఆగస్టుల్లో కురిసిన అధిక వర్షాలలో పంట నష్టపోయిన 65 మంది రైతులకు రూ 3 లక్షల 32 వేల 550 పెట్టుబడి రాయితీ ఖాతాలలో జమ చేశారు. కృష్ణాజిల్లాలో 5వ ఏడాది మొదటి విడతగా 7,462 మంది భూమిలేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కౌలు రైతులు, దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న 139 మంది కౌలు రైతులు మొత్తం 7,601 మంది రైతులకు 7,500 చొప్పున పెట్టుబడి సాయంగా మొత్తం రూ.5.70 కోట్లు, ఈ ఏడాది ఖరీఫ్లో మే నుండి ఆగస్టు వరకు కురిసిన భారీ వర్షాలు, వరదలకు ఉద్యాన పంటలు దెబ్బతిన్న 211 మంది రైతులకు రూ.21.61 లక్షలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ రైతుల (మిగతా 6లో)

కొండపల్లిలో సబ్ కలెక్టర్ పర్యటన



సమస్యలు తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

కొండపల్లి మున్సిపాలిటీలో శుక్రవారం సబ్ కలెక్టర్ అధితిసింగ్ పర్యటించారు. కొండపల్లి మున్సిపాలిటీలోని ముత్యాల చెరువు ప్రాంతాన్ని సబ్ కలెక్టర్ పరిశీలించారు.ఎప్పటి నుంచో ముత్యాల చెరువు ప్రాంతానికి చెందిన ప్రాంత ప్రజలు రిజిస్ట్రేషన్ కావాలని అధికారులకు మరియు నాయకులకు అనేకసార్లు విన్నవించుకోగా, ప్రస్తుత మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కష్ణ ప్రసాద్ ఆదేశాలు మేరకు దీనిపైన ప్రత్యేకమైన దష్టి పెట్టి ఇబ్రహీంపట్నం మండలం ఎమ్మార్వో మరియు సబ్ కలెక్టర్ వద్ద ఈ సమస్యను తీసుకువెళ్ళి త్వరగా పరిష్కరించాలని కోరగా వెంటనే వారు స్పందించి ముత్యాల చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. ముత్యాలచెరువులో చెరువు అంతరించిపోవడంతో ఈ ఫైల్ ని ముందుకు తీసుకువెళ్తామని సబ్ కలెక్టర్ తెలియపరిచారు. ఈ సందర్భంగా కొండపల్లి మున్సిపాలిటీ ఐదవ డివిజన్ కౌన్సిలర్ మొగిలి దయ ఇక్కడ ఉన్న సమస్యల గురించి తెలియజేశారు. సబ్ కలెక్టర్ అదితి సింగ్ తమ పర్యటనలో భాగంగా టిడిపి కౌన్సిలర్లు చుట్టుకుదురు శ్రీనివాసరావు, రావి ఫణి ఫిర్యాదుల మేరకు 29వ వార్డు అరుణ నగర్‌లో త్రాగునీరు సమస్య, జాకీర్ హుస్సేన్ కాలేజీ వెనక ఉన్న డ్రైనేజ్ సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంటనే సమస్య పరిష్కారించాలని తహశీల్దార్ శ్రీనివాసరావుకు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావుకు, ఏఈ సాయి గణేష్‌కు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైల సైదులు, జల్లి కాంతారావు, జాకీర్ హుస్సేన్ కాలేజీ ప్రిన్సిపల్ మహాభాష, వల్లూరి దాసు, గోరే భాష, బుడే, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

కుదించుకుపోతున్న ఖిల్లా రోడ్డు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పర్యాటక ప్రాంతమైన కొండపల్లి ఖిల్లాకు దారి కరువవ్వనుంది. ఇబ్రహీంపట్నం



నుంచి కొండపల్లి ఖిల్లా పైకి వెళ్లే రహదారి బూడిద బకాసురుల చేతులలో చిక్కి నాశనం అయిపోతుంది. తమ స్వార్థం కోసం, కాసుల కోసం బూడిద అక్రమార్కులు ఎలాంటి వినాశనానికైనా బరితెగిస్తున్నారు. బూడిద కోసం నిత్యం తవ్వకాలకు పాల్పడటంతో కాలువ వెడల్పుగా మారి రోడ్డు కుదించుకుపోయి వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే గోతులతో అధ్వానంగా ఉండే రోడ్డు నేడు ఒక లారీ వెళ్లడానికి కూడా ఇబ్బందికరంగా మారే దౌర్భాగ్య పరిస్థితికి చేరింది. ఆ దారిలో ప్రయాణించే కళాశాల విద్యార్థులు స్థానికంగా నివసించే ప్రజలు ప్రాణాలు చేత పెట్టుకొని ప్రయాణంచేస్తున్నారు. ఇబ్రహీంపట్నం ఖీల్లా రోడ్డులో సన్నగా ఉన్న బూడిద కాలువ మారిపోయి క్రమంగా రోడ్డును మూసుకుపోతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అడ్డదారుల్లో బూడిదను కాలువ ద్వారా తవ్వుకుంటూ కాసుల వేట కొనసాగిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై పలువురు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బూడిద తవ్వకాల్లో ఎవరి వాటా వారిదే అన్న చందంగా అటువంటి టిపిఎస్ అధికారులు, రెవిన్యూ అధికారులు పట్టించుకోకపోవడంపై పర్యాటకులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆటో కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: ఆటో కార్మికులకు సమగ్రమైన చట్టం చేయాలని సిఐటియు మండల అధ్యక్షులు కొండపల్లి పరమేశ్వరరావు అన్నారు. రెడ్డిగూడెం మండల కేంద్రంలో గల ఆటో కార్మికులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని యం వి యాక్ట్ చట్టం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు, అలాగే ఆర్ టి ఓ, ట్రాఫిక్ పోలీసుల అక్రమ జరిమానాలు ఆపాలని, పెంచిన చలానాలను ఉపసంహరించుకోవాలని కోరారు. ఆటో కొనుగోలు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయాలని, ఆటో కార్మికులు ఉపాధిని దెబ్బతీసే విదేశీ ఓలా, ఓబర్ వంటి వాటికి అనుమతులు లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం సరిగా ఉండడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. పిల్లలు ఇంటికి వచ్చి భోజనం చేయవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. దీనిపై స్పందించిన మండల విద్యాధికారి చిట్టిబాబు శుక్రవారం పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆహా క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సర్కిల్-3 పరిధిలోని ఎపిఐఐసి కాలనీలోని రైతు మార్కెట్ వద్ద ఆహా క్యాంటిన్‌ను డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్‌తో కలిసి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మెప్మా సహకారంతో ఆరోగ్యకరమైన ఇంటి తరహ ఆహార పదార్ధాలను పేదలకు సరసమైన ధరలతో అందించాలనే ఉద్దేశ్యంతో నగరంలోని పలు సెంటర్లలో ఆహా క్యాంటీన్‌లను ప్రారంబించడం జరుగుతుందన్నారు. ప్రజలు



ఉండే రద్దీ ప్రాంతాల్లో వారికి అందుబాటులో ఉండే విధంగా ఆహారం అందుబాటుతో పాటు మహిళలకు జీవనోపాధి కల్పించడమే లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆహా క్యాంటిన్‌లో వివిధ రకాల టిఫిన్స్, విజిటేబుల్ బిర్యానీ, దద్దోజనం, పులిహోర, సాంబార్ అన్నం వంటి పదార్ధాలు స్వయం సహాయక సంఘ మహిళలచే ఇంటి వద్ద తయారు చేయబడి ఆహా క్యాంటిన్లలో విక్రయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీస్ -యుసిడి, ఇన్‌చార్జి అడిషినల్ కమిషనర్ (జనరల్) కె శకుంతల, సిడిఒ పి ఉమామహేశ్వరి, మెప్మా డిఎంసి మహాలక్ష్మి పాల్గొన్నారు.

అమ్రితసాయిలో తల్లిదండ్రులకు అవగాహన



కార్యక్రమాన్ని మం ప్రారంభిస్తున్న రామ్మోహనరావు

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మండలం పరిటాల పరిధిలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో 2023లో ఇంజనీరింగ్ చేరిన విద్యార్థులకు మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించామని ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లితండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెక్రటరీ కరస్పాండెంట్ కె.రామ్మోహనరావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ చేరిన విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే మంచి ప్రణాళిక తో పాటు లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని , దానికి అనుగుణంగా నిరంతరం కషి చేయాలనీ తెలిపారు. శశిధర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఈ నాలుగు సంవత్సరాల కోర్స్ చాలా ముఖ్యమైనదని, మార్కుల తో పాటు జ్ఞానం అభివద్ధి చేసుకోవాలని, పాట్యంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకుని ఇండస్ట్రీ అవసరాలకు తగినట్లుగా సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ చిరంజీవి, అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డి.పవన్‌కుమార్ పాల్గొన్నారు.

అప్రకటిత విద్యుత్ కోతలపై నిరసన

ప్రజాశక్తి-గంపలగూడెం: సమయపాలన లేని విద్యుత్ కోతలను వెంటనే నిలుపుదల చేయాలని శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మద్దిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రజలు విద్యుత్ కోతతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జానపాటి తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న రైతులు



చిరు వ్యాపారులకు అశీలు రద్దు చేయండి : సిఐటియు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో వీధి చిరు వ్యాపారుల నుంచి ముక్కు పిండి వసూలు చేసే అశీలు తక్షణమే రద్దు చేయాలని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ మున్సిపల్ కమిషనర్‌ని డిమాండ్ చేశారు. ఈ మేరకు చిరు వ్యాపారులు ధర్నా నిర్వహించారు. మహేష్ మాట్లాడుతూ కౌన్సిల్ తీర్మానం లేకుండా దొడ్డి దారిన వైసీపీ నాయకులకి కొమ్ముకాసే విధంగా కాసులు కోసం కక్కుర్తి పడి మున్సిపల్ అధికారులు ఆశీలు వసూలు చేసే కాంట్రాక్టర్ ని అడపా దుర్గాప్రసాద్ అనే వ్యక్తికి ఇవ్వడం వారు వీధి చిరు వ్యాపారుల దగ్గర నుంచి ముక్కుపిండి వసూలు చేసే కార్యక్రమాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. తక్షణమే అశీలు ఆపకపోతే ఆందోళన ఉధతం చేస్తామని హెచ్చరించారు.

సచివాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మండలంలోని కీసర గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పేరం నర్సమ్మ, ఉప సర్పంచ్ చలమల ప్రభాకర్, ఎంపిపి బషీర్, వైస్ ఎంపిపి బండి మల్లిఖార్జున్ రావు, మాజీ సర్పంచ్ పరిటాల దివ్య, పరిటాల రాము, ఎంపిడిఓ కె బాల శంకరరావు, తహశీల్దార్ వి శంకరరబాబు, ఏఈ రవికుమార్, కార్యదర్శి మీర్జవలి తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

శ్రావణ మాసం మూడో శుక్రవారం సందర్భంగా కంచికచర్లలో పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంచికచర్లకు చెందిన కాలవ నాగేశ్వరరావు, వాసుదేవరావు, జనార్ధన్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా మహాలక్ష్మి అమ్మవారి సేవ నిర్వహించారు. మహాలక్ష్మి దేవాలయంలో విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా సాయంత్రం మహాలక్ష్మి దేవాలయం ప్రభను పుర వీధుల్లో ఊరేగించారు. నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, ఉప సర్పంచ్ వేమా సురేష్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మహాలక్ష్మి అమ్మవారి ప్రభ ఊరేగింపు



పోషకాహార వారోత్సవాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు అంగన్వాడి కేంద్రం 9లో శుక్రవారం చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ గర్భిణీలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అప్పుడే ఆరోగ్యవంతమైన, సరియైన బరువుతో బిడ్డలు పుడతారని తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీలకు బాలింతలకు టేక్ హోమ్ రేషన్ అందజేశారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రజనీ జ్వాల, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు ప్రాజెక్టు పరిధిలోని తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు, విస్సన్నపేట మండలాల్లోని 265 అంగన్వాడీ కేంద్రాల్లోని పౌష్టికాహారం మాసోత్సవాన్ని శుక్రవారం ప్రారంభించినట్లు సిడిపిఓ సత్యవతి తెలి పారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలపై, ఆకుకూరలపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ ఝాన్సీ పాల్గొన్నారు.

ఎల్‌బిఆర్‌సిఇలో శిక్షణ

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో బీటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పైథాన్ ప్రోగ్రామింగ్ ఫర్ ఇంజనీరింగ్ అప్లికేషన్స్ అనే అంశంపై వారం రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎపిఎస్‌ఎస్‌డిసి ట్రైనర్ కె.మీనాక్షి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో పైథాన్ కోడింగ్ నేర్చుకోవడం ఇంజనీరింగ్ అప్లికేషన్స్‌లో ఉపయోగించడం చాలా ముఖ్యమన్నారు. కోడింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఉద్యోగావకాశాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అప్పారావు, కోఆర్డినేటర్ వై విజయ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

పిజిటిలకు జీతాలు చెల్లించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-మైలవరం: జూన్లో బదిలీ అయ్యి ప్రమోషన్స్ పొంది ఉన్నత పాఠశాలలో పీజీటీలుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని యూటీఎఫ్ మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.శ్రీలక్ష్మి, వి.వసంతరావు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా జీతాలు అందక ఉపాధ్యాయులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. జీతాల కోసం ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి తీసుకురావద్దని విజ్ఞప్తి చేశారు.

వెండి కవచం బహూకరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని ముక్త్యాల గ్రామంలోని పంచముఖ అమత లింగేశ్వర స్వామి కామాక్షీ అమ్మవారికి వెండి కవచాన్ని, వెండి చెవులను తుడి వెంకటమ్మ జ్ఞాపకార్థం అందించారు. తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లా మంగళంపల్లికి చెందిన తుడి శ్రీనివాసరావు సతీమణి సాహితి చేతుల అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీహర్ష శర్మ, మణికంఠ శ్రీనివాస్ శర్మ, చల్లపల్లి అవినాష్ శర్మ పాల్గొన్నారు.

16 మందిపై కేసు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో గురువారం రాత్రి గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు. విద్యుత్ సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తూ జాతీయ రహదారిపై వాహనాలను నిలిపివేశారు. విషయం తెలుసుకున్న సిఐ జానకి రామ్ పరిస్థితులను చక్కదిద్దారు. కాగా గ్రామానికి చెందిన 16 మందిపై కేసు నమోదు చేసినట్లు చిల్లకల్లు పోలీసులు తెలిపారు.

ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలి



మాట్లాడుతున్న సమ్మక్క

ప్రజాశక్తి-గన్నవరం : ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం వంటకు అవసరమైన గ్యాస్ బండలను ప్రభుత్వమే సరఫరా చేయాలని ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గండికోట సమ్మక్క కోరారు. శుక్రవారం స్థానిక సంఘ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి మధ్యాహ్న భోజన పథకం వంట ఏజెన్సీ కార్మికుల సంఘం సమావేశం జరిగింది. దీనికి ఆ సంఘ నాయకురాలు కుమారి అధ్యక్షత వహించారు. సమ్మక్క మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో తీసుకువచ్చిన మార్పుల వల్ల పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం అందుతుందని, ఇది మంచి పరిణామం అని చెప్పారు. అయితే పిల్లలకు పౌష్టికాహారం వండి పెడుతున్న వంట కార్మికులకు మాత్రం కష్టాలు, నష్టాలు మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా బడ్జెట్ను పెంచకపోవడం వల్ల అప్పుల పాలు కావాల్సి వచ్చిందని చెప్పారు. దీనికి తోడు నెలవారి బిల్లులు ఇవ్వకపోవడం వల్ల చిల్లర దుకాణాల్లో వేలకవేలు అప్పులు పేరుకుపోవడంతో కొత్త అప్పులు పుట్టని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. మరోవైపు పుల్లల పొయ్యి మీద వంట చేయకూడదని గ్యాస్ బండలు మాత్రమే వాడాలని నిబంధన పెట్టడంతో ఇది వంట ఏజెన్సీ కార్మికులకు పెద్ద గుదిబండగా మారిందని చెప్పారు. ఏడాదికి 12 బండలు ఇస్తూ ఉండగా ఐస్ కోళ్లలో వంట చేసే వారికి నెలకు 12 బండలు ఖర్చు అవుతున్నాయని తెలిపారు. రెండో నెల నుంచి వంట చేయాలంటే గ్యాస్ బండలు ఇవ్వని పరిస్థితి ఏర్పడిందని వివరించారు. పుల్లల మీద వంట చేయడానికి హెచ్ఎంలు, అధికారులు అంగీకరించడం లేదని అన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వమే గ్యాస్ బండలు సరఫరా చేయాలని విన్నవించారు. అదేవిధంగా పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఎంపీపీ స్కూల్లో, ఎంపీయూపీ జిల్లా పరిషత్ హై స్కూళ్ల మెనూ ఛార్జీలు పెంచడంతోపాటు కార్మికులకు గౌరవ వేతనాలు పెంచి నెలవారీగా మంజూరు చేయాలని కోరారు. వంటకు వాడే నిత్యవసర సరుకులు కూడా ప్రభుత్వమే సరఫరా చేస్తే ఏజెన్సీలకు ఏ విధమైన ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు. ముఖ్యంగా చాలా కాలంగా పనిచేస్తున్న తమను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కే. వెంకటేశ్వరరావు, మండల నాయకులు మహేష్, వంట ఏజెన్సీ కార్మికుల సంఘం నాయకులు సుందరి, వసుమతి పాల్గొన్నారు.



200 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : భారత్ స్వాభిమాన్ ట్రస్టు రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. దుర్గారావు ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ నివాసా విద్యాసంస్థల ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 200 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. నగరపంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యనారా యణ శిభిరాన్ని ప్రారంభించారు. శిభిరం ఏర్పాటుచేసి వైద్య సేవలందించడం అభినంద నీయమని శ్రీజగదంబ సమేత సోమేశ్వరస్వామి ఆలయ చైర్మన్ సీహెచ్వీ కుటుంబ రాజు, టీడీపీ నాయకుడు జీవీ రామకష్ణప్రసాద్ అన్నారు. షుగరు వ్యాధి తీసుకోవలసి న జాగ్రత్తలను పిన్నమనేని సిద్దార్థ్ వైద్య కళాశాల వైద్యులు తెలియజేశారు. డెంటల్, జనరల్, నేత్ర, గుండె సంబదిత విభాగాల వైద్యులు పాల్గొని వైద్యపరీక్షలు చేసి ఆరోగ్య సంబంద సూచనలు చేశారు. సురేంద్ర బెనర్జీ, శ్రీనివాస్, పోతురాజు, కేవైకే రెడ్డి, కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సేవలందించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గన్నవరం : విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో 33/11కేవీ కేసరపల్లి సబ్ స్టేషన్ మెయింటినెన్స్ నిమిత్తం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడిఏ హరిబాబు తెలిపారు. శనివారం ఉదయం 09:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. కేసరపల్లి మొత్తం ఏరియా, ఎస్ ఎల్ వి విల్లాస్, అప్పారావుపేట, అజ్జంపూడి, బుద్ధవరం, బూతుమల్లి పాడు, జక్కులనక్కలం జగనన్న కాలనీ, విఎన్ పురం కాలనీ ప్రాంతాలలో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజును క్రమశిక్షణతో నిర్వహించాలి



మాట్లాడుతున్న బండి రామకృష్ణ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో ఇంచార్జ్ బండి రామకృష్ణ జనసేన పార్టీ వివిధ హెూదాల్లో ఉన్న నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రామకష్ణ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పుట్టిన రోజును అత్యంత వైభవంగా, క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. నియోజవర్గ పరిధిలో జనసైనికులు ఏర్పాటుచేసిన పలు సేవా కార్యక్రమాలతో పాటు కులమత పార్టీ బేధాలు లేకుండా పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఆపదలో ఉన్న పేదవారికి ఆర్థిక సహాయ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, అన్నదానాలు, పండ్ల పంపిణీ, హాస్టల్స్ లో పిల్లలకు పుస్తకాల పంపిణీ, అనేక సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. తొలిగా జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకుని మచిలీపట్నం కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరణ తదుపరి కేక్ కటింగ్ నగర పరిధిలో జనసైనికులు వివిధ సెంటర్లలో ఏర్పాటుచేసిన సేవా కార్యక్రమాలు పట్టణ పరిధి నుండి గ్రామ పరిధిలో జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డం రాజు,గళ్ళ తిమోతి, వంపుగడవల చౌదరి, కొట్టే వెంకట్రావు, మహమ్మద్ సమీర్, కర్రీ మహేష్, త్రిపురారి తరుణ్, పినిశెట్టి వేణు,జన్ను నాగరాజు, చిరంజీవి పాల్గొన్నారు.

పొలాల్లో పక్షిస్థావరాలు ఏర్పాటు చేసుకోవాలి

ప్రజాశక్తి గూడూరు : ఉక్కపోతగా వున్న పరిస్థితిలో వరిపంటలో పురుగు ఉదతి ఎక్కువగా వుందని ఇటువంటి పరిస్థితి లో రైతులు పురుగు మందుల జోలికి పోకుండా పొలంలో పక్షి స్థావరాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (సేంద్రియ సాగు)పార్థసారథి అన్నారు. గూడూరు మండలం తరకటూరు లోశుక్రవారం జరిగిన పొలం బడిలో రైతుల నుద్దేశించి అన్నారు. పొలంలో కొంగలు, కాకులు, నీటికోళ్లు వంటి మిత్ర పక్షులు పురుగులను ఏరుకు తింటూ పంటలను చాలా వరకు చీడపీడల నుంచి కాపాడుతున్నాయని, మిత్ర పక్షులు మన పొలాలకు రావాలంటే పొలం గట్ల మీద, పరిసరాల్లో చెట్లను పెరగనివ్వాలని.. వాటిపైనే మిత్రపక్షులు గూళ్ల ఏర్పాటు చేసుకొని మన పంటలకు అనుక్షణం కాపలా కాస్తున్నాయన్నారు. శనగపచ్చ పురుగు, పొగాకు లద్దె పురుగులను పురుగుమందుల పిచికారీ ద్వారానే కాదు మిత్ర పక్షుల ద్వారా కూడా అరికట్టవచ్చని తెలియచేసారు. పొలంలో ఒక కొంగ 20 నిమిషాల్లో సుమారు 50 పురుగులను తింటుందని,. పురుగుల ఉధతిని 73 శాతం వరకు తగ్గిస్తాయన్నారు. రైతులు, మండల విఏఏలు పాల్గొన్నారు.

పుల్లపాడులో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-పెడన : నియోజకవర్గం పెడన మండలం పుల్లపాడు గ్రామం నందు భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారంటీ కార్యక్రమంలో శుక్రవారం పెడన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ శ్రీ- కాగిత కష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. గ్రామంలో తిరుగుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. టిడిపి అధికారులకు వస్తే జరిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు, తెలుగుదేశం పార్టీ నాయకులు పడమట గంటయ్య శలపాటి వీరప్రసాద్, గూడూరు మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పలువురికి వైవిబి పరామర్శ



ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరులో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, సానభూతి పరులను మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ శుక్రవారం పరామ ర్శించారు. నగరపంచాయతీ మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు సతీమణి కనకదుర్గ ప్రమాదవ శాత్తు జారిపడి కా లికి గాయమై చికిత్సపొంది విశ్రాంతి తీసుకుం టుండగా వారి నివాసంలో పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రోడ్డుప్రమాదంలో గాయపడిన 3వ వార్డుకు చెందిన సయ్యద్ గఫూర్, అనారోగ్యంతో బాధపడుతున్న 4వ వార్డుకు చెందిన టీడీపీ సానుభూతిపరుడు మరియన్నను పరామర్శించారు. టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా, బీసీసెల్ రాష్ట్ర కా ర్యదర్శి ఆర్.ఫణికుమార్, పవన్, బాలాజీ తదితరులు పరామర్శలో పాల్గొన్నారు.

నిరాహార దీక్ష విరమణ



ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం, సుల్తానగరం 216 అండర్ పాస్ నెంబర్ 85 నిర్మాణ పనుల జాప్యం కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని స్థానిక తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చిట్టిబొమ్మ వనరాజు ఆధ్వర్యంలో 10 రోజులుగా చేస్తున్న నిరాహార దీక్ష విరమించారు. ప్రభుత్వం స్పందించి అండర్‌పాస్ పనులు చేపట్టడంతో దీక్ష విరమించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, మాజీ ఎం.పి.పి. కాగిత వెంకటేశ్వర రావు, మాజీ జెడ్పీటీసీ లంకే నారాయణ ప్రసాద్, మాజీ మున్సిపల్ బాబా ప్రసాద్, మాజీ హాస్పిటల్ చైర్మన్ తలారి సోమశేఖర్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు హాసిం బెయిగ్,పామర్తి లక్ష్మణ్, ఈడే దాస్, రాయన శివ, మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింపజేశారు.

అత్యాచారం కేసులో యావజ్జీవ కారాగార శిక్ష

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : బాలికపై అత్యాచారం కేసులో ముద్దాయికి స్థానిక స్పెషల్ ఫోక్సో కోర్ట్ జడ్జి షేక్ మహమ్మద్ ఫజుల్లా శుక్రవారం యావజ్జీవ కారాగార శిక్ష, 10 వేల రూపాయల జరిమానా విధించారు. కేసు వివరాల్లోకి వెళితే 2019 లో కత్తివెన్ను పోలీస్ స్టేషన్ పరిధిలోని దోమలగొంది గ్రామానికి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన పెద్దసింధు ప్రసాద్ అత్యాచారానికి పాల్పడ్డాడని బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎంవి మహేష్ కుమార్ కేసుకు సంభందించిన సాక్ష్యాలు సేకరించారు. సాక్షులను విచారించి, అనంతరం ముద్దాయిపై నేరం నిరూపణ కావడంతో జిల్లా స్పెషల్ ఫోక్సో కోర్టు జడ్జి ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.



అగ్నిప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : పంచాయతీ సేవలు భారతీ హస్పటల్ సమీపంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల గహాలు దగ్ధమైన కేసన్న దానయ్య సూరగం నాగమల్లేశ్వరమ్మ కుటుం బాలకు లలితా దేవి చారిటబుల్ ట్రస్ట్ తరఫు న సాయం అందించారు. ట్రస్ట్ చైర్మన్ ముమ్మారెడ్డి కష్ణారావు శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయం అందజేశారు. జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మక్కెన విజయ్ కుమారి, మండలి శివప్రసాద్, మండలి రామ్ గోపాల్, గుడివాక రామాంజనేయులు, తోట ఆంజనేయులు, వార్డు సభ్యులు కమ్మిలి సాయి భార్గవ, పవన్ కళ్యాణ్, పాల్గొన్నారు


మట్టిఖర్చులకు నగదు అందజేత

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ మండలం కూచిపూడి గ్రామ సచివాలయ పరిధిలోని దుర్గా నగర్ (దక్షిణ దళితవాడ) లో గుండెపోటుతో పాగోలు శ్రీనివాసరావు మతి చెందారు. వైయస్సార్ భీమా పథకంలో నామినిగా ఉన్న మతుని భార్య పాగోలు వెంకటేశ్వరమ్మ కు తక్షణసాయంగా మట్టి ఖర్చుల నిమిత్తంరూ.10 వేలు ఆర్థిక సహకారాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి భవాని, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఉమామహేశ్వరరావుల పర్యవేక్షణలో పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ ఏ. ఫణీంద్ర అందజేశారు..

మహిళలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : పేదలకు సేవ చేయడం అదష్టంగా భావించాలని రాష్ట్ర నూర్ భాషా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమద్ది చిన మస్తాన్ అన్నారు. శనివారం దావాజీ గూడెం గ్రామంలో పేదలకు చీరలు, మగ్గం వర్క్ పై శిక్షణ పొందుతున్న మహిళలకు పనిముట్లు, దావాజీగూడెం స్కూల్లో చదువుతున్న పిల్లలకు ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను సంపాదించిన దాంట్లో కొంత సమాజ సేవకు కేటాయిస్తున్నట్లు చెప్పారు. కష్ణాజిల్లాలో నూర్ బాషాల సమస్యల పైన పనిచేస్తున్నామని చెప్పారు. గన్నవరం, ఉంగుటూరు బాపుల పాడు మండలాలకు చెందిన పలువురికి సంఘ బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలోసంఘ పెద్దలు పాల్గొన్నారు.


పశ్చిమ నియోజకవర్గంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న డివి కృష్ణ


22వ డివిజన్‌లో సచివాలయంలో వినతి



విజయవాడ సింగ్‌నగర్‌లో...

ధరాఘాతాన్ని ప్రతిఘటిద్దాం

• 'సమరభేరి'లో సిపిఎం నాయకులు • సచివాలయాల్లో వినతిపత్రాలు, నిరసనలు

ప్రజాశక్తి-సింగ్‌నగర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా, పెరిగిన ధరలను తగ్గించాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం చేపట్టిన 'సమరభేరి' ప్రచార కార్యక్రమం ఎన్‌టిఆర్ జిల్లాలో శుక్రవారమూ కొనసాగింది. విజయవాడ వాంబే కాలనీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగర్ (కండ్రిక కాలనీ), అజిత్ సింగ్ నగర్ వడ్డెర కాలనీ తదితర ప్రాంతాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు పర్యటించారు. పలు సభల్లో మాట్లాడారు. వివిధ సచివాలయాల వద్ద జరిగిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విద్యుత్ బిల్లుల కాపీలను దహనం చేశారు. సమస్యలపై సచివాలయాల్లో వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంపదను, సహజ వనరులను మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు కట్టబెడుతుందన్నారు. రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం మోడీ బాటలోనే పయణిస్తుందన్నారు. సామాన్య, మధ్యతరగతి వ్యాపారులపై పన్నుల భారాలను మోపి వేధిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. ఈ నెల 4న జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.రమణరావు, కే దుర్గారావు, పీర్ సాహెబ్, ఝాన్సీ, వై సుబ్బారావు, లక్ష్మణ, వెంకట్ రెడ్డి, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. 31 డివిజన్ పసుపుతోట 5వ లైన్‌లో ధర్నా నిర్వహించారు. అనంతరం సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని 205 సచివాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.నాగరాజు, ఎం పురుషోత్తం, జి.మోతి, సాయి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ:** గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్‌లో హాకర్స్ కార్మికుల విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో బీసెంట్ రోడ్డుతో పాటు ఆయా ప్రాంతాల్లో చిరు వ్యాపారాలు చేసుకునే హాకర్స్ పాల్గొన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ బిజెపి, వైసిపి విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల నాలుగో తేదీన జరిగే ధర్నా కార్యక్రమంలో హాకర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ సభ్యులు వై.సుబ్బారావు, హాకర్స్ యూనియన్ నగర అధ్యక్షులు బి భూలోకం పాల్గొన్నారు. స్థానిక పిఎన్ బస్‌స్టేషన్ ఆటోస్టాండ్‌లో సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సమరభేరి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, రాఘవయ్య పాల్గొన్నారు. విజయవాడ రైల్వేస్టేషన్ గడియార స్తంభం వద్ద రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్ కార్మికులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాశీనాద్, కె.దుర్గారావు, నాగబ్రహ్మం పాల్గొన్నారు.

కృష్ణలంక 22వ డివిజన్‌లో ధర్నా జరిగింది. అనంతరం 110, 111, 112 సచివాలయాల సెక్రటరీలకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.కృష్ణ, బత్తుల చిన్నారావు పాల్గొన్నారు. 21 డివిజన్, రాణిగారితోట 17వ డివిజన్‌లో సిపిఎం నేతలు సంతకాల సేకరణ, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరాడ రమణ, ఎ లక్ష్మణ, కె శివాజి, తమ్మిన చంద్రశేఖర్ పాల్గొన్నారు. దుర్గాపురంలో గులాబితోట సచివాలయం సెక్రటరీలకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం శివ, వెంకటేశ్వరరావు, పరుశురామ్, ఎస్‌కె ఆశ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-భవానీపురం: ప్రజలను పీడిస్తున్న అధిక ధరలు, విద్యుత్ చార్జీలు తగ్గించాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి. కృష్ణ డిమాండ్ చేశారు. విద్యాధరపురం నాలుగు స్తంభాల సెంటర్‌లో ప్రచార పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మతోన్మాద మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో, ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ప్రజా పంపిణీ ద్వారా కందిపప్పు, నూనెతో పాటు 13 రకాల ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని డిమాడ్ చేశారు. అనంతరం సమరభేరి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నాయకులు పుల్లయ్య, కుండనాల శేషుమణి, విక్రం లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. 50వ డివిజన్ 175 సచివాలయం వద్ద నిరసన తెలిపారు. విద్యుత్ బిల్లులను దహనం చేశారు. అనంతరం ప్రజల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని సచివాలయం సెక్రటరీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివి కష్ణ, సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బి సత్యబాబు, నగర కార్యదర్శి కే లక్ష్మణ, వి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వత్సవాయి: వత్సవాయి మండల కేంద్రంలో ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ఇంటింటికి వెళ్లి సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సిహెచ్ హనుమంతరావు, బి.రాము, కె.వెంకటేశ్వర్లు, వెంకటరత్నం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం పంచాయతీ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి దారా నాగేశ్వరరావు, గురవయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని 1, 2, 3, 4, 10 ,11 వార్డుల పరిధిలోని సచివాలయాల ముందు ధర్నా చేసి సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వి భద్రం, బి.వెంకటేశ్వరరావు, తోట కష్ణ, వీరమాచినేని విష్ణు, కూరపాటి వెంకటరత్నం పాల్గొన్నారు. మండలంలోని వామకుంట్ల సచివాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సచివాలయం అడ్మిన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు, ఇసుక వెంకట్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** మండలంలోని షేర్ మహమ్మద్‌పేట గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో దంతాల వెంకటేశ్వర్లు, కోటా కృష్ణ, వెంకటరావు, ఎస్ రామనాథం తదితరులు పాల్గొన్నారు.


ప్రజాశక్తి-వీరులపాడు: వీరులపాడు, దొడ్డదేవరపాడు, అల్లూరు, జుజ్జూరు గ్రామ సచివాలయాల్లో వినతిపత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి, కోడూరు పిచ్చేశ్వరావు, ప్రభాకర్, వట్టికొండ పార్థసారథి, రమేష్ పాల్గొన్నారు. **జి.కొండూరు:** చెరువు మాధవరం, చిన్న నందిగామ, కోడూరు గ్రామాల సచివాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.శ్రీనివాసరావు, పెనుగొండ కోటేశ్వరరావు, బాలకృష్ణ, ఐ.శివ నాగేందర్‌రావు పాల్గొన్నారు. **విస్సన్నపేట:** విస్సన్నపేట గాంధీ బొమ్మ సెంటర్లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, కెవిపిఎస్ నాయకులు మేకల జ్ఞానరత్నం, పి.ఏడుకొండలు, మరీబోయిన అప్పారావు, పోతురాజు శ్రీనివాసరావు, గాబ్రెల్ నాగేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** 1, 19, 20 వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసి సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ కార్యదర్శి కె.గోపాల్, కర్రి వెంకటేశ్వరావు, మండూరు శ్రీనివాసరావు, నారాయణ, కృష్ణ పాల్గొన్నారు. నందిగామ మున్సిపల్ కార్మికులు సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో సలికేటి నరేష్, దసవరపు సైదా, పిచ్చియ్య పాల్గొన్నారు. రాఘవాపురం గ్రామంలో సచివాలయ కార్యదర్శికి సంతకాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కటారపు విట్టల్‌రావు, యు. సమాధానం, ఎ.కుమారి, వెంపటి రఘు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల సచివాలయం-1లో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్, సుధాకర్, జ్ఞాన సుందరి, విమలయ్య, వీరమ్మ, శాంతయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** కొండపల్లి మోహన్‌రావు నగర్‌లో అధిక ధరలు తగ్గించాలని కోరుతూ సంతకాలు సేకరించారు. ఇబ్రహీంపట్నం రింగ్ వద్ద విజయవాడ జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం.మహేష్, ఎ.విఠల్ రావు, ఏడుకొండలు, శ్రీనివాస్, బాలమురళీ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గంపలగూడెం:** కొత్తపల్లి సచివాలయ కార్యదర్శికి సంబంధిత అంశాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. తొలుత కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో గంపలగూడెం మండల కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి, బండి వైకుంఠరావు, శివరామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




విజయవాడలో హాకర్ల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు


విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద సమరభేరి పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆటో కార్మికులు


జి.కొండూరులో సచివాలయంలో వినతి


షేర్‌మహ్మద్‌పేటలో కరపత్రాల పంపిణీ



నందిగామలో కార్మికుల నిరసన


పెనుగంచిప్రోలులో వినతిపత్రం అందజేస్తున్న పారిశుధ్య కార్మికులు



తిరువూరులో ప్రజల నిరసన


వత్సవాయిలో కరపత్రాల పంపిణీ


వీరులపాడులో ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచారం

కేంద్రం విధానాలను తిప్పికొడదాం


- సిపిఎం సమరభేరీలో నాయకులు
- పలుచోట్ల వాల్‌పోస్టర్లు విడుదల



చల్లపల్లిలో...

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోయలేని భారాలను మోపుతున్నాయని సిపిఎం సమరభేరీలో పలువురు నాయకులు విమర్శించారు. గ్యాస్ సిలిండర్‌పై ధర తగ్గించటం ఎన్నికల మాయాజాలమని, అలాగే. పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగవ తేదీ మండల కేంద్రంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. మతోన్మాద కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటం చేయాలని పలువురు పిలుపునిచ్చారు.

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని యార్లగడ్డలో జరిగినకార్యక్రమంలో సిపిఎం మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి వెంకటేశ్వరరావు, తిరువీధుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని నడకదురు సచివాలయం కార్యదర్శి శిరీష కు శుక్రవారం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని నాయకులు అందజేశారు. అలాగే మండల పరిధిలోని లక్ష్మీపురంలో మండల కమిటీ సభ్యుడు మహమ్మద్ కరీముల్లా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ షేక్ మస్తాన్ కు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి గోళ్ళ సాంబశివరావు, బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : గుడ్లవల్లేరు మండలంలోని కవుతరం చెక్ పోస్ట్ సెంటర్ వద్ద సిపిఎం పార్టీ ఆద్వర్యంలో వాల్ పోస్టర్ ను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.పోలినాయుడు శుక్రవారం ఆవిష్క రించారు. అనంతరం పెద్ద దళితవాడలో కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు బివి శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపిని 2024 ఎన్నికల్లో ఓడించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక నాయకులు ఏ.రహీం ,సిఐటియు మండల కార్యదర్శి బాషా, ఎ.సర్ధార్, బాబుఖాన్, చుక్కా శ్రీవాణి, స్వర్ణ రమణ, దాసి వడఉ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : సమరభేరి పోస్టర్‌ను శుక్రవారం గుడివాడ సిపిఎం కార్యాలయంలో ఆవిష్కరించారు. అలాగే గుడివాడ పట్టణంలోని 14,15 వార్డుల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం 15వ సచివాలయ వార్డు వెల్ఫేర్ సెక్రటరీ చక్రవర్తికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో, ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తమ్మిశెట్టి లక్ష్మణరావు, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు రేపాని కొండ, వి ఎషయ్య, పి ప్రభుదాస్, బివి అరుణ తదిరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మోపిదేవి** : మోపిదేవి మండల సిపిఎం శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. మోపిదేవి మండలం నాగయితిప్ప ,ఉత్తరచిరువోలులంక గ్రామాల్లో సచివాలయాల వద్ద నిరసన తెలిపి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చౌటుపల్లి రవి సిపిఎం మండల కార్యదర్శి బండి .ఆదిశేషు, సిపిఎం నాయకులు రాజశేఖర్, సురేష్ , సహదేవుడు,తాత. వెంకటేశ్వరవు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మొవ్వ** : కంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల ధరలు ,విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సంతకాలు సేకరణ కార్యక్రమం ముమ్మరంగా సాగింది. ప్రజల సంతకాలతో కూడిన వినతిపత్రాలను గ్రామ సచివాలయాలలో అందించి పరిష్కారానికి కషి చేయాలని నేతలు కోరారు. మొవ్వ మండలం ఆవిరిపూడి గ్రామ సచివాలయంలో సెక్రటరీ ప్రత్యూషకు,కాజ గ్రామ సచివాలయంలో సిబ్బందికి వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల సిపిఎం పార్టీ కార్యదర్శి శీలం నారాయణరావు, దగాని నాగేశ్వరరావు ,సిఐటియు మండల వైస్ ప్రెసిడెంట్ ఏనుగ శ్రీనివాసరావు (కొండ), జొన్నలగడ్డ భాస్కరరావు మేడిశెట్టి వీరాంజనేయులు, వంగూరి వీరబాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు **కంకిపాడు:** సిపిఎం చేపట్టిన సమరబేరి కార్యక్రమంలో బాగంగా కంకిపాడు మండలంలో ఉప్పులూరు, కంకిపాడు, గొడవర్రు, కొలవెన్ను, మంతెన మొదలగు సచివాల యాలలో వినతిపత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు, పార్టీ మండల కార్యదర్శి టి నరేష్, నాయకులు సిహెచ్ వి రెడ్డయ్య , ఎం చంటిబాబు,కె మురళి, వి మరియదాసు, ఎలమంచిలి నాగేశ్వరరావు, వి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **పామర్రు** : పామర్రులోని తోటప్రాంతం విష్ణాలయం ఏరియాలోని సిపిఎం నాయకులు ఇంటింటికి తిరుగుతూ, కరపత్రాలను పంపిణీ చేస్తూ, సంతకాల సేకరించారు. అనంతరం ఐదో నెంబర్ సచివాలయం నందు డిమాండ్లతో కూడిన మెమోరాండం 5వ నం సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ అందించారు. **పెనమలూరు** : సిపిఎం ఆధ్వర్యంలో నాయకులు యనమలకుదురు ఒకటో సచివాలయం వద్ద ధర్నా నిర్వహించి సిచివాలయ సిబ్బందికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ ఖాసిం, షేక్ మస్తాన్, పల్లా పాపారావు, వాటపల్లి శ్రీరాములు, యార్లగడ్డ దానయ్య తదితరులు పాల్గొన్నారు.




మోపిదేవిలో...




కంకిపాడులో...



పామర్రులో...



తోట్లవల్లూరులో..



యనమలకుదురులో...



చైల్డ్ హుడ్ ఫ్రెండ్స్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-చల్లపల్లి : విద్యార్థిని చదువు నిమిత్తం నగదు అందించిన చైల్డ్ హుడ్ ఫ్రెండ్స్ సేవలు అభినందనీయమని చల్లపల్లి విజయక్రాంతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుట్టా శివరామప్రసాద్ కొనియాడారు. చల్లపల్లి నారాయణరావు నగర్ కు చెందిన మెండు ఝాన్సీ తండ్రి మృతి చెందగా, చైల్డ్ హుండ్ ఫ్రెండ్స్ సభ్యులు ఆ విద్యార్థిని చదువుకయ్యే ఖర్చు భరిస్తామని హామీ ఇచ్చారు. గతేడాది మొదటి సంవత్సరం ఫీజు చెల్లించగా, శుక్రవారం కళాశాలకు గ్రూప్ సభ్యులు వచ్చి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఫీజు రూ.14 వేలు చెల్లించి తమ దాతత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో సైతం ఉచితంగా మందులు ఇవ్వటంతోపాటు ఎంతో మంది ఆదరణ లేని వారికి సహాయం అందిస్తున్న చైల్డ్ హుడ్ ఫ్రెండ్స్ సేవలు ఎనలేనివన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూపు సభ్యులు కుందేటి రత్నాకర్రావు, కూనపరెడ్డి శ్రీను. కమ్మిలి ప్రసాద్, మోపిదేవి శ్రీను, బండే శ్రీను, అలపర్తి గోపాలకష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలుకు వినతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పెన్షన్ విద్రోహ దినం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఎస్ ను రద్దు పరచాలని పాత పెన్షన్ విధానాన్ని ఉద్యోగస్తులు అందరికీ అమలుపరచాలని కోరుతు జిల్లా కలెక్టర్ తరపున జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు రాము, కార్యదర్శి తోట వరప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ జి శ్రీనివాసరావు, సురేష్ నాయక్ సాయిరాం నాయక్, జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్వీ వి రామారావు, పవన్ కుమార్, రాంప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్ రాంబాబు మరియు మచిలీపట్నం తాలూకా ప్రెసిడెంట్ టీవీ పరమేశ్వరరావు కార్యదర్శి వి భాస్కర్ శాంతా కుమారి మరియు ఫైజాన్ వీరబాబు, రమేష్ బాబు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలోని అన్ని విభాగాల ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపుతూ విధులకు హాజరయ్యారు . ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర సంఘ నాయకులు పేపేటి సత్యనారాయణ, కలెక్టరేట్ అద్యక్షులు పామర్థి శ్రీనివాస, గౌతమ్, బెగ్ మాధురి, సుభాష్, కష్ణమూర్తి,నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న ఉద్యోగులు

ఎండుతున్న పంటలకు నీరందించాలి



పంటలు పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-మోపిదేవి : కాల్వ చివర ఉన్న వరి పొలాలకు నీరు అందక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నీటిని అందింది పంటలను కాపాడాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చౌటపల్లి .రవి డిమాండ్ చేశారు. శుక్రవారం మోపిదేవి మండలం చిరువోలు గ్రామంలో పంట పొలాలను సిపిఎం బందం పరిశీలించింది. తక్షణమే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సాగునీరు అందక కొన్నిచోట్ల నాట్లు వేయని పరిస్థితి ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవడానికి సముద్ర తీర మండలాలైన మోపిదేవి, నాగాయలంక కోడూరుమండలాల్లో సాగుకు సరిపోను నీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మోపిదేవి మండల కార్యదర్శి బండి .ఆదిశేషు సిపిఎం మండల కమిటీ సభ్యులు కర్ర వెంకటేశ్వరరావు ,బెజవాడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజవర్గంలోని బాపులపాడు మండలం మడిచర్ల నుండి చిల్ల బోయినపల్లి వరకు 3.25 కిలోమీటర్ల పొడవున తారు రోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నుండి రూ.2.70కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ఈ రోడ్డు కు సరైన మెయింటినెన్స్ లేని కారణంగా పూర్తిగా గోతులుపడిందన్నారు. రైతులు పొలాల్లోకి వెళ్ళేందుకు అగచాట్లు పడాల్సి వస్తోందన్నారు. తాను మడిచర్ల పర్యటనకు వెళ్లిన సమయంలో స్థానికులు ఈరోడ్డు గురించి తెలుపగా తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.2.70 కోట్లు రోడ్డు అభివద్ధికి నిధులు మంజూరు చేశారన్నారు. ఎఫ్ డి ఆర్ పద్ధతిలో అత్యాధునిక టెక్నాలజీతో ఈ తారు రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. అదేవిధంగా గన్నవరం మండలం చన్నుపల్లి వారి గూడెం మెయిన్ రోడ్డు నుంచి గ్రామంలోకి వెళ్లే ఆరు రోడ్డు అభివద్ధికి 33 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయన్నారు. త్వరలో ఈ రోడ్ల అభివద్ధి పనులు మొదలగుతాయని ఎమ్మెల్యే వంశీ తెలిపారు.

విద్యుత్ కోతలను అరికట్టాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : మండలంలో విద్యుత్ కోతల కారణంగా ప్రజలు అల్లాడుతున్నారని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు అన్నారు. శుక్రవారం నడకుదురులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎడాపెడా విద్యుత్ కోతలు విధించటంతో రాత్రిళ్ల ప్రజలు అవస్థలు పడుతున్నా రన్నారు. చిన్నపిల్లల్లు, గర్భిణీలు, వద్ధులు దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నారని, ఈఎల్ఆర్ పేరుతో గంటల తరబడి గ్రామీణ ప్రాంతాల్లో కరెంట్ కోతలు విధించటం అన్యాయ మన్నారు. విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం వేయటంతోపాటు ముందస్తు సమాచారం ఇవ్వకుండా కరెంట్ కోతలు విధించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రాత్రిళ్ల ప్రజలు పడే బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు.

మొదటిపేజీ తరువాయి

రాజధానిలో ఇళ్ల నిర్మాణంపై పీటముడి

జూలై 24వ తేదీన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈవ్యవహారంపై హైకోర్టులో గత కొంతకాలంగా విచారణ జరుగుతున్నా ప్రభుత్వం హడావుడిగా శంకుస్థాపన ప్రక్రియ చేపట్టింది. సిఎం శంకుస్థాపన చేసిన 10 రోజుల్లోనే ఆర్-5 జోన్లో ఇళ్ల నిర్మాణాలపై స్టే ఇస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు 50 వేల ఇళ్ల నిర్మాణానికి 25 లే అవుట్ల కోసం ప్రభుత్వం రూ.180 కోట్లతో హడావుడి పనులు ప్రారంభించింది. దాదాపు రూ.88 కోట్ల మేరకు పనులు పూర్తయ్యాయి. ఆగస్టు 3వ తేదీన హైకోర్టు స్టేతో అధికారులు ఈ పనులన్నీ నిలిపివేశారు. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పుపై ఇళ్ల నిర్మాణం ఆధారపడి ఉంది. విచారణను నవంబరు వాయిదా వేసిన నేపథ్యంలో అప్పటి వరకు ఇళ్లు నిర్మించే పరిస్థితిలేదు. హైకోర్టు తుది తీర్పు వెలువడక ముందే తాము పేదల కోసం న్యాయపోరాటం చేసి విజయం సాధించామని సిఎం జగన్, మంత్రులు జూలై 24న వెంకటపాలెంలో జరిగిన బహిరంగ సభలో పేర్కొనడం కూడా తీవ్ర వివాదస్పదంగా మారింది. సిఎం, మంత్రుల ప్రకటనలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో హైకోర్టు స్టే ఉత్తర్వులు ప్రభుత్వ పెద్దలకు మింగుడు పడని పరిస్థితిని కల్పించింది. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని అదేరోజున ప్రభుత్వం ప్రకటించింది. తాజాగా సుప్రీంకోర్టు ఈ కేసు విచారణను నవంబరుకు వాయిదా వేయడం ప్రభుత్వ వర్గాలను మరింత ఇరకాటంలోకి నెట్టాయి. అమరావతిపై పట్టు సాధించేందుకు సిఎం జగన్ ఇళ్ల స్థలాల పంపిణీని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల వారికి ఇళ్ల స్థలాలను ఈఏడాది మే 26న సిఎం జగన్ పంపిణీ చేశారు. కోర్టు ఉత్తర్వుల మేరకు పట్టాల పంపిణికి ముందే పట్టాకాగితాలపై కోర్టు తుది తీర్పునకులోబడి హక్కులు ఉంటాయని ముద్రించారు. ఈ నేపథ్యంలో ఇళ్ల నిర్మాణానికి కేంద్రం కూడా నిధులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది. అయినా తొలుత రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని నిర్ణయించారు. ఈమేరకు జూలై 24న సిఎం జగన్ మంగళగిరి మండలం కృష్ణాయపాలెంలో శంకుస్థాపన చేశారు. కోర్టు నుంచి ప్రభుత్వానికే సానుకూల నిర్ణయం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కానీ పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. గతకొన్నేళ్లుగా ప్రభుత్వంపై పోరాడుతున్న రాజధాని రైతులకు సుప్రీం నిర్ణయంతో ఊరట లభించినట్లయింది.

విద్యాశాఖలో బది'లీలలు'

కూడా తెలిసింది. ఇప్పుడు కోరుకున్న చోటకు బదిలీ అయితే మరో ఎనిమిదేళ్ల వరకు తమను కదిపేవారు ఉండరనే ధృమాతో ఇంత పెద్ద మొత్తంలో ముడుపులు సమర్పించి బదిలీ ఉత్తర్వులు అందుకున్నట్లు తెలుస్తోంది. గత వారం రోజులుగా ఉమ్మడి కష్ణాజిల్లాలో సుమారు 50 మందికిపైగా ఉపాధ్యాయులకు ఈ బదిలీ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. ఎటువంటి రాత పూర్వక ఉత్తర్వులు లేకుండా విద్యాశాఖ అధికారులు బదిలీల ఉత్తర్వులు ఎలా జారీ చేస్తున్నారో అర్థం కావడం లేదని పలువురు వాపోతున్నారు. ఉపాధ్యాయుల బదిలీల సందర్భంగా బదిలీ అనంతరం అవసరమైన చోట ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తామన్న ముఖ్యమంత్రి, విద్యాశాఖ కమిషనర్, జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కి ఇప్పుడు దొడ్డిదారిన బదిలీలు చేయడంపై పలు ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యమంత్రి కార్యాలయమే తిరస్కరించిన ఉపాధ్యాయుల బదిలీల దరఖాస్తులను నిబంధనలకు వ్యతిరేకంగా కేవలం ప్రజాప్రతినిధుల వాట్సప్ ఉత్తర్వులతో ఎలా ఆమోదిస్తారని పలువురు ఉపాధ్యాయులు మండిపడుతున్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా జరిగిన ఈ బదిలీలపై ముఖ్యమంత్రి కార్యాలయం దష్టి సారించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

పెట్టుబడి సాయంతో రైతుకు భరోసా

ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని 2019 అక్టోబర్ 15 నుండి ఈ పథకం అమలు చేస్తోందన్నారు.

విజయవాడలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతూ శ్రీ శైలజారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు టి. శ్రీకాంత్, మనోజ్‌కోఠారి, జమలపూర్ణమ్మ, గీతాంజలిదేవి, లిడ్ క్యాప్ డైరెక్టర్ ఝన్సీరాణి, మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ విజితా సంపత్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్ నాగమణెమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి కె. బాలాజీ కుమార్, జిల్లాకు చెందిన వ్యవసాయ అధికారులు యం.రత్నశ్రీ, యం. సప్న, యు. ఊర్మిళ, ఏవివి అనిత భాను పాల్గొన్నారు. అలాగే మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి కమిటీ చైర్మన్ జన్ను రాఘవరావు, కమిటీ సభ్యులు శ్రీకాకుళపు నాగేశ్వరరావు, బందరు నియోజకవర్గ వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ చూడామణి రావు, వ్యవసాయాధికారులు మనోహరరావు, మణిధర్, ఉద్యాన శాఖ అధికారి చందు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా ఓటర్ల సర్వే

కలెక్టర్ డిల్లీరావు ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : ఓటరు జాబితాలో తొలగించిన ఓటర్లను పున:పరిశీలన చేసి నిష్పక్షపాత, పారదర్శక ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. స్పెషల్ సమరి రీవిజన్-2024లో భాగంగా ఓటరు జాబితాలో తొలగించిన ఓటర్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ఎస్ డిల్లీరావు క్షేత్రస్థాయి పరిశీలించారు. తొలుత విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని పటమట 285 పోలీంగ్ స్టేషన్ పరిధిలో గృహాలను,అనంతరం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం అజిత్ సింగ్ నగర్ పోలీంగ్



స్టేషన్ 11 పరిధిలో సంబంధిత ఓటర్ల జాబితాతో వారి ఇంటి వద్దే పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జూలై నెల 21వ తేదీ నుండి ఆగస్టు 21వ తేదీ వరకు నెల రోజులపాటు ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణలో భాగంగా బూత్ స్థాయి అధికారులు బూత్ లెవల్ ఎజెంట్ల సమన్వయంతో క్షేత్రస్థాయిలో ఇంటింటిని సందర్శించి ఓటర్ల జాబితా పరిశీలన పూర్తి చేయడం జరిగిందన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గత సమరి రివిజన్ నుండి నేటి వరకు మరణించిన,శాశ్వతంగా వలస వెళ్లిన, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ (డిఎస్ఇ), ఫోటో సిమిలర్ ఎంట్రీస్ (పిఎస్ఇ)గాను, తొలగించిన ఓటర్ల జాబితాను రీవెరిఫికేషన్ చేస్తామన్నారు. ఈ ప్రక్రియను సెప్టెంబర్ 7వ తేదిలోపు పూర్తి చేసి ఎన్నికల సంఘానికి నివేధికను సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు యం. వెంకట రామయ్య, యం మాధురి, ఎన్నికల డిప్యూటీ తహాశీల్దార్ ఎస్.వి. రవీంద్రనాథ్, సూపర్‌వైజర్ వందనబాబు, బిఎల్‌వో జి. నరేంద్ర, ఉన్నారు.



వెహికల్ డిపో, గాంధీ హిల్‌ను పరిశీలించిన దినకర్

ప్రజాశక్తి - విజయవాడ, వన్‌టౌన్ : హనుమాన్ పేట నందలి వెహికల్ డిపో ఆధునీకరణ పనుల పురోగతిని శుక్రవారం అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. డిపోలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు, మూవ్మెంట్ రిజిస్టర్, ఇతర రిజిస్టర్లను సక్రమంగా నిర్వహిస్తునదీ లేనిది పరిశీలించారు. హనుమాన్‌పేట లోని పలు అంతర్గత రోడ్లపై పారిశుధ్య నిర్వహణ తీరు, డ్రెయిన్లలో మురుగునీటి పారుదల విధానాన్ని పరిశీలించారు. పశ్చిమ నియోజక వర్గం పరిధిలోని 53 వ డివిజన్ కొత్తపేటలోని గాంధీ హిల్‌ను పర్యాటక ప్రదేశంగా రూపొందించడంపై ప్రత్యేక దష్టి సారించేందుకు కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈపర్యటనలో (డిప్యూటీ సిటి ప్లానర్ ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సత్యనారాయణ పాల్గొన్నారు.



సచివాలయాల్లో విఎంసి కమిషనర్ తనిఖీ

ప్రజాశక్తి - విజయవాడ : బడిఈడు పిల్లలు అందరూ తప్పనిసరిగా సంబంధిత పాఠశాలల్లో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఎడ్యుకేషన్ కార్యదర్శులను, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం 41వ డివిజన్ భవానీపురంలోని 128, 129, కేదారేశ్వర పేట 239 వ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగరంలో బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్చే కార్యక్రమం (జిఇఆర్) గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో సర్వేపై ప్రత్యేక దష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి సచివాలయంలో 5 ఏళ్ల నుండి 18 ఏళ్లలోపు పిల్లలు ఎవరైతే బడికి వెళ్ళడం లేదో వారి వివరాలను వాలంటీర్ల ద్వారా ఎడ్యుకేషన్ కార్యదర్శులు సేకరించాలని నోడల్ అధికారులను ఆదేశించారు. విద్యా శాఖ నుండి ప్రత్యేకంగా సీఆర్పీలు, అధికారులు నగరపాలక సంస్థ నోడల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. పిల్లల్లో అసలు బడికి వెళ్ళని వారు, డ్రాప్ అవుట్స్‌ను వేరుగా వివరాలు తీసుకొని చైల్డ్ ఇన్ఫోలో అప్ లోడ్ చేయాలన్నారు. నగరంలో బడికి వెళ్ళని వారిలో ర్యాట్ పికర్స్ పిల్లలు, వలసలు వచ్చిన వారి పిల్లలపై నోడల్ అధికారులు, డిప్యూటీ కమిషనర్లు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. పిల్లల సర్వే పూర్తి చేయాలని, నోడల్ అధికారుల వారిగా కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకొని, రోజువారీ నివేదిక ఇవ్వాలన్నారు. విజయవాడ నగరంలో ఏ ఒక్కరూ బడి ఈడు వారు బడికి వెళ్ళకుండా ఉండకూడదని తెలిపారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. సచివాలయం పరిధిలో నిర్దేశించిన కార్యక్రమాల్లో ఎలాంటి పెండింగులు ఉంచరాదని కమిషనర్ గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లకు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు.

సమగ్ర శిక్ష సొసైటీలో పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర శిక్షా సొసైటీ (పాఠశాల విద్యాశాఖ) ద్వారా నిర్వహిస్తున్న భవిత కేంద్రాలలో ఖాళీగా ఉన్న సహిత విద్యా రిసోర్స్ పర్సన్స్ పోస్టులను తాత్కాలిక /ఒప్పంద ప్రాతిపదికన ఒక సంవత్సరం కాలానికి భర్తీ చేసేందుకు అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నారు. మొత్తం 396 ఖాళీలు ఉన్నాయి. http.apie.apcfss.in వెబ్ సైట్ ద్వారా రూ.100 రుసుము చెల్లించి ఈనెల 4 నుండి 18వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్ / ఫిజికల్ దరఖాస్తులు స్వీకరించరు. ఓపెన్ కేటగిరి అభ్యర్థులకు 18-42 సంవత్సరాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 5 సంవత్సరాలు, మాజీ సైనిక ఉద్యోగులకు 3 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాలు వయోపరిమితి సడలింపు ఉంది. జిల్లాల వారీగా పోస్టుల ఖాళీలు, విద్యార్హత వివరాలను వెబ్ సైట్‌లో ఉంచిన పూర్తి నోటిఫికేషన్ ద్వారా పొందవచ్చు. అభ్యర్థులకు మెరిట్ లిస్టు జాబితాకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉన్నచో సంబంధిత జిల్లా సమగ్ర శిక్షా కార్యాలయాన్ని సంప్రదించి సందేహాలను నివత్తి చేసుకోవచ్చు.

చేనేత శాఖలో ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : జాతీయ చేనేత అభివృద్ధి పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు మంజూరు చేసిన క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలలో టెక్స్‌టైల్ డిజైనర్ 12 ఖాళీలు, క్లస్టర్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ 10 ఖాళీల్లో తాత్కాలిక పద్ధతిలో పనిచేసేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు జౌళి, చేనేత శాఖ కమిషనర్ ఎంఎం.నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను కమిషనర్ చేనేత, జౌళి శాఖ 4వ అంతస్తు, ఐహెచ్‌సి కార్పొరేట్ బిల్డింగ్ ఆటోనగర్, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్ నెం 522503 చిరునామాకు పంపాలని కోరారు. పథకం, నోటిఫికేషన్ వివరాలను https://www.aphand-tex.gov.in చేనేత జౌళి శాఖ వెబ్‌సైట్ నుండి పొందాలని పేర్కొన్నారు. ఇతర వివరాలను కార్యాలయ పనివేళల్లో ఫోన్ నెం 08645-232466 ద్వారా పొందవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ప్రకటన వెలువడిన తేదీ నుండి 14 రోజులలోపు దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

అటవీ హక్కుల చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలి : సిపిఐ

ప్రజాశక్తి - విజయవాడ : అటవీ సంపద అభివృద్ధి, పచ్చదనం పెంపుదల, పర్యావరణ పరిరక్షణ, అడవి బిడ్డలైన గిరిజనులకు జీవనోపాది కల్పించాలనే లక్ష్యాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన అటవీ హక్కుల చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. విజయవాడలోని సీపీఐ జిల్లా కార్యాలయం దాసరి భవన్‌లో శుక్రవారం సీపీఐ విజయవాడ రూరల్ మండల కార్యవర్గ సమావేశం కోటా సాంబశివరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ గిరిపుత్రులకు అటవీ భమూలపై హక్కుల కల్పించాలని 2007లో ప్రభుత్వాలు చేసిన అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి పెదపారుపూడి : శాంతి భద్రతలకు విఘాతం కల్పించిన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఎంతటి వారినైనా సహించేది లేదని పెదపారుపూడి పోలీస్ స్టేషన్ ఎస్సై పల్లా నాగ కళ్యాణి శుక్రవారం అన్నారు. మండలంలోని మహేశ్వర పురం గ్రామంలో మద్యం సేవించి రోడ్డుపై దారినే పోతున్న వారిని అసభ్యకరంగా మాట్లాడుతూ రోడ్డుపై మంచి, చెడు లేకుండా వీరంగం సృష్టిస్తున్న విషయం కొంతమంది ఫోన్ ద్వారా తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఎస్సై గ్రామంలో పర్యటించి రోడ్డుపై తిరుగుతున్న ఆకతాయిలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. గ్రామ సర్పంచ్ జువ్వనపూడి రాజు, ఏఎస్ఐ, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జీవిత బీమా ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-అవనిగడ్డ : భారతీయ జీవిత బీమా సంస్థ 67వ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం ఆమనగడ్డ బ్రాంచ్ కార్యాలయంలో నిర్వహించారు. సంస్థ కార్యాలయంలో ఉద్యోగులు ఏజెంట్లు పాలసీదారుల సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో తొలుతా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ జి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జీవిత బీమా అభివృద్ధి గురించి వివరించారు. అనంతరం ఉద్యోగులు ఏజెంట్లు చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రతికూల ప్రచారం నేపథ్యంలో కూడా జీవిత బీమా సంస్థ ఆకర్షణీయమైన పనితీరు ప్రదర్శించడం జరిగిందన్నారు 2022-23 ఆర్థిక సంవత్సరంలో సంస్థ రికార్డ్ స్థాయిలో రెండు లక్షల 31,000 899.17 కోట్ల రూపాయల మొదటి ప్రీమియం ఆదాయం సంపాదించి 16.75% వృద్ధిరేటు నమోదు చేయడం జరిగిందని, గత సంవత్సరం 204 . 65 లక్షల పాలసీలు విక్రయించగా ఈ ఆర్థిక సంవత్సరంలో 2.04 కోట్ల నూతన పాలసీలను సంపాదించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఉద్యోగులు ప్రసాద్ బాబు భాష తదితరులు పాల్గొనగా డివోలను శాలువాలతో సత్కరించారు.

అడవుల ఆక్రమణదారులపై కేసులు : కలెక్టర్ ఆదేశం


మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో అటవీ భూములతో పాటు వన్య ప్రాణాలను సంరక్షించాలని, అడవుల ఆక్రమణదారులపై వారంలోగా క్రిమినల్ కేసులు బనాయించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో జిల్లాస్థాయి అటవీ వన్యప్రాణి సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త జిల్లాలు ఏర్పాటైన జిల్లాలో అటవీ విస్తీర్ణం 28008.84 హెక్టార్లు ఉందన్నారు. జాతీయ అటవీ విధానం 1988 ప్రకారం 33 శాతం అటవీ విస్తీర్ణం కలిగి ఉండాల్సి వుండగా జిల్లాలో కేవలం 7.42 శాతం అటవీ భూమి మాత్రమే ఉందన్నారు. ఆ మేరకు 33 శాతం అటవీ భూమిని వృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా ఆక్రమణదారులపై ఉక్కు పాదం మోపి ఆక్రమణలు తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆక్రమణదారులు ఎంతటి వారైనా సరే విడిచి పెట్టవద్దని స్పష్టం చేశారు. ముఖ్యంగా మెట్లపల్లి బీట్ పరిధిలోని సురవరం, పోతురాజు గట్టు, నూతుల గట్టు, మెట్లపల్లి, మాలగట్టు, కాటేని పాడు, రిజర్వు అటవీ భూభాగంలోని 310.39 హెక్టార్ల లో ఆక్రమణలు జరిగినట్లు గుర్తించడం జరిగిందన్నారు. అలాగే కానూరు రిజర్వ్ ఫారెస్ట్ లో కూడా 635.77 హెక్టార్ల అటవీ భూమి చాలా వరకు ఆక్రమణకు గురైనట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ అటవీ భూభాగాన్ని ఆక్రమించిన వారిపై వారం రోజుల్లోగా క్రిమినల్ కేసులు బనాయించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాటిని తిరిగి సంరక్షించు కొనుటకు అన్ని చర్యలు గట్టిగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ రాజశేఖర్, అదనపు ఎస్పీ శ్రీహరి రావు, డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు, డీఎఫ్ఓ కే రాజశేఖర్, ఆర్డిఓ ఐ కిషోర్, సర్వే భూ రికార్డుల ఏడి రంగారావు, మత్స్యశాఖ ఏడి వెంకటేశ్వర్ రెడ్డి, ఎఫ్ఆర్ఓ లు సిహెచ్ సుజాత, షరీఫ్, తహసిల్దార్ శ్రీవిద్య తదితర అధికారులు పాల్గొన్నారు.

కొండాలమ్మ దేవస్థానంలో అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమ వరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద శుక్రవారం మహిళలచే సామూహిక వరలక్ష్మీ వ్రతములు నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి టిక్కెట్ల ద్వారా 194 మంది, ఉచితంగా సుమారు 300 మంది మహిళా భక్తులు వరలక్ష్మి వ్రతాల్లో పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు. దేవస్థానం చైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి, ధర్మకర్తల మండలి సభ్యులు పామర్తి వెంకటస్వామి, కుమ్మరబోయిన రవిశంకర్, బాడిగ లీలా సౌజన్య, నారే పాలెం వెంకట నిర్మల పాల్గొన్నారు.

ఫాతిమా మాతా నవదిన ప్రార్థనలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని పెద్ద ఊటపల్లి జోసఫ్ తంబి ఆలయంలో ఫాతిమా మాతా మహోత్సవాల సందర్భంగా శుక్రవారం నవదిన ప్రార్థనలు ఘనంగా జరిగాయి. పెద్దావు టపల్లిలోని విచారణ దేవాలయములో రెవ. ఫాదర్ స్లీవరాజు, కొండపావులూరు విచారణ గురువులు దివ్యపూజా బలిని సమర్పించారు. సందేశంలో మరియతల్లి - యేసు క్రీస్తుకు ప్రథమ శిష్యురాలు అను అంశముపై ప్రసంగించారు. పూజానంతరం పెద్దావుటపల్లి గురువులు అతిథిగా వచ్చి పూజను అర్పించిన ఫా. స్లీవరాజు గారిని సన్మానించారు. ఈ వేడుకలలో అనేకమంది గురువులు, కన్యాస్త్రీలు, విశ్వాసులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-పమిడిముక్కల : వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నట్లు పామర్రు ఎంఎల్ఏ కైలే అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం పమిడిముక్కల మండలం లోని ఐనపూర్ గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కరపత్రాలను ప్రజలకు అందించి సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం జన్మభూమి పేరుతో అవినీతికి ఎల్పడిందని, కానీ నేడు వైసిపి ప్రభుత్వం సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండా జయలక్ష్మి, మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేదసుప్రజ , ఎంపీటీసీ సభ్యులు ఆదిశేషు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు అప్పిరెడ్డి, వెంకటేశ్వరరావు, రాధా రమేష్ పాల్గొన్నారు.

అయ్యన్నపాత్రుడు అరెస్టుకు ఖండన

ప్రజాశక్తి-గన్నవరం : టీడీపీ మాజీమంత్రి అయ్యన్న పాత్రుడును వైజాగ్ విమానాశ్రయంలో కృష్ణా జిల్లా పోలీసులు అరెస్టు చేయడాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గన్నవరం సభలో అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యల్లో తప్పేముందని ప్రశ్నించారు. తాము ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా? అని చెప్పాలన్నారు. జగన్ పాలనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, విమర్శించడం నేరంగా మారిందని అన్నారు. జగన్ అక్రమాలను, రాచకాలను టిడిపి నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని పేర్కొన్నారు. తమ పోరాటం ఆగదు అన్నారు. **హనుమాన్ జంక్షన్ :** అయ్యన్నపాత్రుడును అక్రమంగా అరెస్ట్ చేయడం అరాచక పాలనకు పరాకాష్ట అని తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికళ్యాణి శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. అయ్యన్నగారు మాట్లాడిన వాఖ్యలే తప్పయితే ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు జగన్ మాట్లాడిన మాటల సం/ గతేమిటంటూ ప్రశ్నించారు. అలాగే బీసీ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడును అక్రమంగా అరెస్ట్ చేయడం బీసీలపై వైసీపీ ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేస్తోందని టీడీపీ బీసీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. కె.సీతారాం పురంలోని ఆయన స్వగ్రామంలో మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మజ్జిగ నాగరాజు శ్రీమన్నా రాయణ, వెన్నుబోయిన శివనాగరాజు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి


మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక కోతిబొమ్మ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహాన్ని ఫ్లైఓవర్ బిడ్జి ఏర్పాటు వల్ల తొలగించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందని, దానిని బస్టాండ్ వద్ద నూతనంగా నిర్మించే ప్రధాన ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటు చేయాలని లేని పక్షంలో స్థానిక నెహ్రూచౌక్‌లో ఏర్పాటు చేయాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు పొంగులేటి జయరాజు, కంచర్ల సుధాకర్, దారం కరుణాకర్, వేల్పుల నాగబాబులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎన్జీవో హోమ్‌లో దళిత సంఘాల ఐక్యవేదిక కన్వీనర్లు పొంగులేటి, కంచర్ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహంతో పాటు బాబు జగ్జీవన్‌రావ్ విగ్రహాలను మెయిన్ రోడ్డులలోని బస్టాండు, నెహ్రూచౌక్‌లలో ఏర్పాటు చేయాలని దళిత సంఘాలు ఐక్యవేదికలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు మెండా చంద్రపాల్, కొడమల గంగాధరరావు, మెండు జోజిబాబు, అత్తోటి సాల్మన్, మరియబాబు, విలియం, పాల్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు హెల్త్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులు హెల్త్ కార్డుల దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎం. వెంకటేశ్వర ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ను 2023-24 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో కొత్తగా అక్రిడిటేషన్ కార్డు పొందిన వర్కింగ్ జర్నలిస్టులు హెల్త్ స్కీమ్కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జర్నలిస్టు ఆరోగ్య బీమా పథకం జర్నలిస్టుకు, వారి భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన వారి తల్లిదండ్రులకు వర్తిస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ప్రీమియం రు.2,500 కాగా ఇందులో ప్రభుత్వం వాటా క్రింద రూ.1,250 రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని, జర్నలిస్టు వాటాగా మిగిలిన రూ.1,250జర్నలిస్టు చెల్లించాల్సి ఉంటుందన్నారు. జర్నలిస్టు వాటా ప్రీమియం www.cfms.ap.gov.in వెబ్సైట్ ద్వారా హెడ్ ఆఫ్ అకౌంట్ 8342-00-120-01-03-001-001, డిడిఒ కోడ్ 2220-60-001-003 పద్దుకు చెల్లించాలన్నారు. గతంలో జర్నలిస్టు హెల్త్ కార్డు ఉండి, రెన్యువల్ చేసుకొనే వారు ఒరిజినల్ చలానా, గతంలో జారీ చేసిన హెల్త్ కార్డు, ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డు, ఆధార్, రేషన్ కార్డుల నకళ్లను తదుపరి చర్య నిమిత్తం జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి గుడూరు : గూడూరు మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అధ్యక్షులు సంగా. మధుసూదనరావు అధ్యక్షతన వైస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో 200 మంది లబ్దిదారులకు కొత్తగా పెన్షన్ లు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి. రమేష్ తనయులు, వైస్సార్సీపీ రాష్ట్ర యువజన నాయకులు జోగి. రాజీవ్ చేతుల మీదుగా లబ్దిదారులకు పెన్షన్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వేములు. సురేష్ రంగబాబు, స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ కారుమంచి. కామేశ్వరరావు, స్టేట్ ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ గొరిపర్తి. రవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు పర్లం. పెదబాబు, కె డి సి సి బ్యాంక్ డైరెక్టర్ తలుపుల వెంకట కృష్ణ పాల్గొన్నారు. ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి పరిధిలోని కోసూరువారిపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ కోసూరు అనూష నూతనంగా మంజూరైన పింఛన్లను శుక్రవారం పంపిణీ చేశారు. వికలాంగుల పింఛన్లు మూడు, వద్యాప్య పింఛన్లు నాలుగు, వితంతు రెండు పింఛన్లు మంజూరు కాగా, శుక్రవారం 9 మంది లబ్దిదారులకు అందించారు. మరో 15 పింఛన్లు వెరిఫికేషన్ అనంతరం నాలుగవ తారీకు తర్వాత పంపిణీ చేయనున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ కోసూరు శివనాగమల్లేశ్వరరావు, ఉప సర్పంచ్ కోసూరు రాధాకష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ మండలంలో కొత్తగా మంజూరైన 145 కొత్త పింఛన్లను శుక్రవారం పంపిణీ చేశారు. కూచిపూడి సచివాలయానికి సంబంధించి 13 పెన్షన్లు మంజూరుకాగా పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఈవోపీఆర్డి వీర్ల సీతారామరాజు మాట్లాడుతూ కొత్తగా దరఖాస్తు చేసుకున్న పెన్షన్ అప్లికేషన్స్ పరిశీలనకు రాలేదని పెండింగ్ అప్లికేషన్స్ రెండో తారీకు సాయంత్రం కి వెరిఫికేషన్ పూర్తి చేసి అర్హులైన పెన్షన్ దారులు అందరికీ మూడో తారీఖున అమౌంట్ విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇస్లావత్ భవాని, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ ఈ ఉమామహేశ్వరరావు, పంచాయతీ పాలకమండలి సభ్యుడు (రెండవ వార్డ్) కావూరి పూర్ణచంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలంలో నూతనంగా మంజూరైన పెన్షన్లను 200 మంది లబ్దిదారులకు గృహ నిర్మాణ శాఖామంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వర్ణభారతి, బంటుమిల్లి ఎంపీపీ వెలివల చినబాబు, మండల పార్టీ కన్వీనర్ సుజ్ఞాన మహేష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు, మలిశెట్టి రాజీబాబు, వైస్ ఎంపీపీ వేడిమి చిన్నారి బాబు, అత్తమూరు ప్రెసిడెంట్ బొర్రా రమేష్ పాల్గొన్నారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : గత జనవరి నెలలో అర్జీలు సమర్పించుకున్న వారికి నూతనంగా పెన్షన్లు మంజూరు చేయగా వాటిని శుక్రవారం లబ్దిదారులకు అందజేశారు. అవనిగడ్డ మండలంలో 600 మంది పెన్షన్ల కోసం అర్జీలు సమర్పించుకోగా అందులో 150 మందిని ఎంపిక చేశారు. పంచాయతీ పరిధిలోని మూడవ సచివాలయం పరిధిలో గల ఏడో వార్డులో 12 మందికి పెన్షన్లు మంజూరుకాగా మండల సచివాలయాల కన్వీనర్ షేక్ నజీర్ భాష చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ షేక్ ఖాదర్ వలీ, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ నాగార్జున, వాలంటీర్లు గృహ సారథులు పాల్గొన్నారు. ప్రజాశక్తి ఘంటసాల : అవ్వాతాతలకు తోడునీడ లేని అక్కచెల్లెమ్మలకు వైఎస్సార్ పెన్షన్ కానుకతో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అండగా నిలిచారని ఎంపీపీ వేమూరి రజని కుమారి అన్నారు. ఘంటసాల గ్రామ సచివాలయం -1, సచివాలయం -2 పరిధిలోని గల అర్హులైన 20 మంది నూతనంగా మంజూరైన పెన్షన్లను ఎంపీపీ రజనీ కుమారి ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, సచివాలయాల మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్ లతో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు.

3న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఈ నెల 3వ తేదీన ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యకళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కూరపాటి శ్రీనివాస్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఊర్మిళా సుబ్బారావునగర్ (జోజినగర్, కరెంట్ ఆఫీసు దగ్గర)లోని శక్తి గ్రీనీజ్ బ్యాంకెట్ హాలు (కబేళా)లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచితంగా బిపి, షుగర్, కిడ్నీ సమస్యలు, గుండె జబ్బులు, రక్తహీనత, నరాల బలహీనత, మోకాళ్ల నొప్పులు, గౌట్ ఆర్థరైటిస్, కీళ్లవాతం, ఇతర రోగులను పరీక్షించి మందులు అందజేస్తామని వివరించారు. ఉచితంగా ఎముక సాంద్రత పరీక్ష చేస్తామని పేర్కొన్నారు. అదేరోజు డిఎస్ఎం హైస్కూల్ పదోతరగతి 1983-84 బ్యాచ్ పూర్వ విద్యార్థుల తతీయ ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని వివరించారు. ఇతర వివరాలకు 9573724321కు సంప్రదించాలని కోరారు.



శ్రీనివాస్

దుర్గాఘాట్‌ను శుభ్రం చేసిన 'జీవనది'

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రావణ శుక్రవారం సందర్భంగా జీవనది ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఇంటి లక్ష్మీ దుర్గ, జీవనది ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి అంజిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం దుర్గాఘాట్ దగ్గర ప్లాస్టిక్ నివారణ, పరిశుభ్రత క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. యాత్రికులు సబ్బులు షాంపూలు ప్లాస్టిక్ వస్తువులు నదిలో వేయకుండా వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవనది ఫౌండేషన్ కార్యదర్శి ఎం. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలి : సిపిఎం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో మరో విద్యుత్ పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పీవీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో, ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది ఏళ్లలో గ్యాస్, పెట్రోలు, డీజిల్, నిత్యావసర ధరలు ఆకాశాన్నంటాయని, సాధారణ కుటుంబం బతికే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. దేశంలో రైతు ఆత్మహత్యలు పెరిగిపోయాయన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేసి సర్దుబాటు ఛార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జంగా వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు మద్దిరెడ్డి మాధవరెడ్డి, నాయకులు ఉయ్యూరు కృష్ణారెడ్డి, చాట్ల విజయకుమార్, గద్దల ఇశ్రాయేలు, రామిరెడ్డి, పెద్ద వెంకటరెడ్డి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆంజనేయులు

'విద్యుత్ కోతలతో మెట్ట రైతులకు ఇబ్బందులు '

ప్రజాశక్తి-ఎ.కొండూరు: వర్షాభావ పరిస్థితులకు తోడు విద్యుత్ కోతలతో మెట్ట ప్రాంత రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలుగు రైతు మండల నాయకులు బెజవాడ శంకర్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పత్తి, మిరప, మొక్కజొన్న, వరి తదితర ఆరుతడి పంటలను రైతులు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు విద్యుత్ మోటార్లపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. రైతులకు తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం ఆచరణలో ఐదు గంటలు కూడా సరఫరా చేయడంలేదన్నారు. విద్యుత్ శాఖ అధికారులు సరైన సమాధానం చెప్పడంలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి తొమ్మిది గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేకల రామారావు, జంగా స్టాలిన్, షేక్ ఆదం, షరీఫ్, బెజవాడ ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నమ్మకంతో ఎదిగిన ఎల్‌ఐసి

67వ వార్షికోత్సవ సభలో వక్తలు

ప్రజాశక్తి-భవానీపురం

ప్రజల నమ్మకమే పునాదిగా 28 కోట్ల మంది పాలసీదారులను కలిగిన ఎల్‌ఐసి ఎదిగిందని పలువురు వక్తలు పేర్కొన్నారు . స్థానిక భవానీపురం భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్‌ఐసి) నగర శాఖ -2 కార్యాలయంలో శుక్రవారం 67వ వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించే బీమా వారోత్సవాలను వివెంసి ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఎస్ఎన్.చక్రవర్తి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రూ.43 లక్షల కోట్ల ఆస్తులను కలిగిన సంస్థ ఎల్‌ఐసి అని చెప్పారు. సెకనుకు మూడు క్లయిములు పరిష్కరిస్తూ ప్రపంచంలోనే అగ్రగామి బీమా సంస్థగా గుర్తింపు పొందిందని వివరించారు. దేశాభివద్ధి కోసం ఏటా నాలుగు లక్షల కోట్ల రూపాయలు కేంద్ర బడ్జెట్‌కు అందించే సంస్థ ఎల్‌ఐసి అని కొనియాడారు. వారోత్సవాలలో భాగంగా పాలసీదారులకు ప్రత్యేక సేవలు అందించటం, విద్యార్థిని విద్యార్థులకు సిబ్బందికి పోటీలు నిర్వహించటం, సామాజిక సంక్షేమమైన బీమా అవసరం ఎడల చైతన్యం కలిగించటం కోసం కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఎస్ జగదీష్‌బాబు, అధికారులు ఆర్ఆర్ నరసింహం, ఎస్‌పివిఎస్ మల్లికార్జునరావు, కె మురళీకష్ణ, వివిధ సంఘాల నాయకులు ఎన్ఎంకే ప్రసాద్, ఎంవి సుధాకర్ ఎస్ సాయిశ్రీనివాస్, కెకెఎస్ శ్రీనివాస్, బివి బాలకోటేశ్వరరావు మాట్లాడారు.



బ్రాంచ్ మేనేజర్‌ను సత్కరిస్తున్న సిబ్బంది, ఏజెంట్లు

మార్కెట్లోకి హోండా ఎస్‌పి 160 సిసి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: హోండా మోటార్ సైకిల్ ఆధ్వర్యంలో నూతన 160 సిసి ద్విచక్ర వాహనాన్ని మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు రీజనల్ మేనేజర్ సచిన్ పవర్ తెలిపారు. నగరంలోని విహారి హోండా షోరూమ్‌లో శుక్రవారం సాయంత్రం వాహనాన్ని మార్కెట్లోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్‌పి 160 సిసి వెహికల్ బోల్డ్ డిజైన్‌తో సరికొత్తగా తీసుకువచ్చినట్లు తెలిపారు. అడ్వాన్స్‌డ్ డిజిటల్ మీటర్, ఐకానిక్ ఎల్ఇడి టెయిల్ ల్యాంప్, వంటి సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. 160 సిసి వాహనం రు.1,17,500గా సింగిల్ డిస్క్ వాహనం ధర నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే డబుల్ డిస్క్‌కు సంబంధించి రు.1,21,900 ఎక్స్ షోరూమ్ ధరగా నిర్ణయించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ మేనేజింగ్ డైరెక్టర్ మాగంటి వెంకట్, జోనల్ మేనేజర్ శరత్ ఉంద్రే, ఏరియా మేనేజర్ మంజునాథ్ పాల్గొన్నారు.





అమ్మవారి సన్నిధిలో వలెవన్, సత్యనారాయణ

ముగిసిన పవిత్రోత్సవాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడిలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు శుక్రవారం పూర్ణాహుతితో ముగిశాయి. ఉదయం 8 నుండి 10 గంటల వరకు మండపారాధన పూజలు, సర్వప్రాయశ్చిత్త విధి తత్తత్ శాంతిక పౌష్టిక హోమములు, కూష్మాండ బలి నిర్వహించిన అనంతరం 10.30 గంటలకు పూర్ణహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, పాలకమండలి సభ్యులు కట్టా సత్తయ్య, చింకా శ్రీనివాసులు, బచ్చు మాధవీ కష్ణ, కార్యనిర్వాహక ఇంజినీర్లు కె.వి.ఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి పాల్గొన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.కరికల్ వలవెన్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ దుర్గమ్మను దర్శించుకున్నారు.

షేక్ ఖాజా నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-భవానీపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ముతవల్లి కోటాలో జరగనున్న ఎన్నికల్లో వక్ఫ్ బోర్డ్ సభ్యునిగా పోటీ చేస్తున్న షేక్ ఖాజా శుక్రవారం "లక్కీ ఉస్మాన్ మస్జీద్" తాడేపల్లిలోని జుమా నమాజ్ అనంతరం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్, ఎమ్మెల్సీ యం.డి.రూహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్. ఖాజాని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు గౌస్ మొహిద్దీన్ పాల్గొన్నారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న షేక్ ఖాజా

ఐటిసి సావ్లాన్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సూక్ష్మ క్రిమి రక్షణలో చర్మ సంరక్షణ కొరకు ఐటిసి ఆధ్వర్యంలో సావ్లాన్ పేరుతో సరికొత్తగా హ్యాండ్ వాష్ ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సావ్లాన్ సంస్థ ప్రతినిధి ఈశ్వర్ కుమార్ తెలిపారు. నగరంలోని ఐటిసి సంస్థ కార్యాలయం శుక్రవారం వివరాలను తెలియచేశారు. సావ్లాన్ హ్యాండ్ వాష్ విశ్వసనీయమైన జెర్మ్ ప్రొటెక్షన్‌తో పాటు మృదువైన, తేమతో కూడిన చేతులతో చర్మాన్ని రక్షించుకోవచ్చని తెలిపారు.

మెట్లు, డ్రైనేజీల నిర్మాణం

ప్రజాశక్తి-భవానీపురం: స్థానిక 45వ డివిజన్ పరిధిలోని కొండప్రాంతాల్లో అవసరమైన చోట్ల, మెట్లు, కాలువలు, రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురీలావణ్య చెప్పారు. శుక్రవారం కబేళా రోడ్డులో ఉన్న నాగ లింగేశ్వరస్వామి ఆర్చీ ఉన్న కొండప్రాంతంలో మెట్లు, కాల్వల నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో మైలవరపు కృష్ణ, డి.హుస్సేన్, వాసు, కోటేశ్వరరావు, బోర మల్లేశ్వరరెడ్డి, లక్ష్మణ పాల్గొన్నారు.

నేత్రదానం మహోన్నతమైనది : సమరం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: నేత్రదానం మహోన్నతమైనదని, . అమూల్యమైన నేత్రాలను మట్టిపాలు, బుగ్గిపాలు చేయవద్దని నేత్రదానం మనిషిలోని మానవత్వాన్ని తెలియచేస్తుందని, నేత్రదానం గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం అని ప్రముఖ వైద్యులు, స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా॥జి.సమరం పేర్కొన్నారు. ఆగష్టు 25 నుండి సెప్టెంబరు 8వరకు నేత్రదాన ప్రచార పక్షోత్సవాలని పురస్కరించుకుని బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హోమ్‌లో డా॥మారు అధ్యక్షతన శుక్రవారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆయన "నేత్రదానం" అంశంపై ప్రసంగించారు. ఆయన ఇంకా మాట్లాడుతూ బ్రతికుండగా ఎన్నో రకాల దానాలు చేస్తాము కాని చనిపోయిన తర్వాత కూడా చేయగల దానం నేత్రదానమే అన్నారు. నేత్రదానమనేది మరణించిన వ్యక్తి కళ్లని దానం చేయడమే తప్ప బ్రతికి ఉన్నవారి కళ్ళని కాదన్నారు. నేత్రదానం ప్రతిఒక్కరి చివరి కోరిక కావాలన్నారు. నేత్రదానం సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ సమరం

అందుబాటులో ఫాస్ట్రాక్ బీ బోత్ వాచీలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ప్రతిష్టాత్మకమైన వాచ్ సంస్థ ఫాస్ట్రాక్ యువత కోసం సరికొత్తగా బీ బోత్ పేరుతో వాచీలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు విజయవాడ షోరూమ్ ఇన్‌ఛార్జి ఎస్.సుబ్రహ్మణియన్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని షోరూమ్‌లో ఆయన మాట్లాడుతూ యువత ఎప్పటికపుడు కొత్త కొత్తగా ఆలోచిస్తుంటారని, వారి ఆలోచనలకు అనుగుణంగానే సరికొత్తగా బీ బోత్ పేరుతో వాచీలను తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈఫాస్ట్రాక్ కొత్త ఆలోచనలను అనుసరిస్తూ ప్రత్యేక ఫ్యాషన్‌లతో రూపొందించారని తెలిపారు. ఈవాచీలను ప్రతి ఒక్కరికీ అందించాలనే ఉద్దేశ:తో సరికొత్తగా విజయ్ దేవరకొండతో ప్రచారాన్ని కూడా రాష్ట్రంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని షోరూమ్‌లలోనూ ఫ్యాస్ట్రాక్ వాచీలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.

'ఇసుజు' డిమాక్స్ క్యాబ్ జెడ్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఇసుజు మోటార్స్ ఆధ్వర్యంలో సరికొత్తగా డి మాక్స్ ఎస్ క్యాబ్ జెడ్ కారును మార్కెట్లోకి విడుదల చేసినట్లు సంస్థ మార్కెటింగ్ ప్రతినిధి ఎం.ఎస్.ఆర్.కుమార్ తెలిపారు. నగరంలోని ఇసుజు డీలర్‌షిప్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలిపారు. వాణిజ్య విభాగంలో స్మార్టెస్ట్‌గా కనిపించే క్రూ క్యాబ్ పికప్‌తో సిద్ధమైన సాధారణతకు మించిన వాహనం అన్నారు. ఇది స్మార్ట్ లుక్‌తో కఠినమైన వర్క్ హెూర్స్ సామర్థ్యం, భద్రత, ప్రయాణికుల వాహన తరహా సౌకర్యాలతో ప్రత్యేకంగా తీర్చిదిద్దారని తెలిపారు. టాప్ ఎండ్ వేరియంట్‌తో అన్ని వ్యాపార పరమైన, వృత్తి పరమైన అవసరాల కోసం ఇసుజు మరంత సమగ్రమైన వైవిధ్యమైన శ్రేణిలో అందిస్తున్నామని తెలిపారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గంలోని 50, 52 డివిజన్లలో నూతనంగా మంజూరైన వివిధ రకాల పెన్షన్లను ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు శుక్రవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక 50వ డివిజన్ సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే